నమస్తే తెలంగాణ
Telangana Today
నిపుణ
నమస్తే తెలంగాణ
హైదరాబాద్, సోమవారం 24 మార్చి 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# తెలంగాణ అభివృద్ధి కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?




**గ్రూప్స్ ప్రత్యేకం**

**తెలంగాణ ఉద్యమ చరిత్ర**

## మార్చి 14 తరువాయి

**23. తెలంగాణ రాష్ట్రం ఎందుకు అనే కరపత్రాలను 1969 ఉద్యమం సందర్భంగా ఎవరు విడుదల చేశారు?**
ఎ. గౌతు లచ్చన్న
బి. ఎన్ జీ రంగా
సి. కొర్రపాటి పట్టాభిరామయ్య
డి. పైవారందరూ **జవాబు : సి**

**వివరణ :**
**తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలు – సాహిత్యం**
- 1969 ఉద్యమం సందర్భంగా 'తెలంగాణ రాష్ట్రం ఎందుకు' అనే కరపత్రాలను ఒక సదస్సులో విడుదల చేశారు
- ఈ సదస్సులోనే శాసనసభ్యులు టీ పురుషోత్తమరావు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర మ్యాప్‌ను ఆవిష్కరించారు
- ఈ తెలంగాణ మ్యాప్‌ను ఈవీ పద్మనాభం, ఆదిరాజు వెంకటేశ్వరరావు, లీడర్ పత్రిక ఎడిటర్ మునీర్ జమాల్ 1969, మార్చి 7న లీడర్ పత్రిక కార్యాలయంలో రూపొందించారు
- ఈ సదస్సులోనే విద్యార్థి నేత శ్రీధర్‌రెడ్డి తొలిసారి క్విట్ తెలంగాణ అనే నినాదాన్ని ఇచ్చాడు
- తెలంగాణ ఉద్యమం నడిపించేందుకు రుద్రసేన అనే నూతన సంస్థను ప్రారంభించినట్లు విద్యార్థి నాయకులు ఈ సదస్సులో ప్రకటించారు
- ఈ సదస్సులో నగర అడ్వకేట్ జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణకు శాయశక్తులా కృషి చేస్తానని వేలాది విద్యార్థులతో ప్రమాణం చేయించాడు
- వీరగడ్డ తెలంగాణ పుత్రులమైన మేము బానిస బంధాలను ఛేదించడం ద్వారా తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని సముచిత స్థానాన్ని సాధించడానికి సర్వస్వాన్ని త్యాగం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం
- ఈ సభలో వరంగల్ విద్యార్థి సంఘం కార్యదర్శి సిద్దులు, ఉస్మానియా ఆర్ట్స్ అధ్యక్షుడు రమాకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించే దాకా కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లమని తీర్మానించారు.

**కొర్రపాటి పట్టాభిరామయ్య**
- ఆంధ్రప్రాంతం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కొర్రపాటి పట్టాభిరామయ్య ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అసెంబ్లీ ముందు మార్చి 4 నుంచి నిరాహారదీక్ష చేస్తున్నాడు. ఇతన్ని మార్చి 12న అరెస్ట్ చేసి దీక్ష భగ్నం చేశారు
- కమ్యూనిస్ట్ మాజీ నాయకుడైన ఇతను తెలంగాణ ఉద్యమానికి మొదటి నుంచి తన మద్దతును తెలియజేశాడు
- ఇతను నవశక్తి పత్రిక సంపాదకులుగా పనిచేశారు
- కొర్రపాటి పట్టాభిరామయ్య 'తెలంగాణ రాష్ట్రం ఎందుకు' అనే కరపత్రాన్ని విడుదల చేశారు

**24. 1969, ఏప్రిల్ 11న ప్రకటించిన అష్ట సూత్ర పథకాలకు సంబంధించి కింది వాటిలో సరైనవి?**
1. తెలంగాణ మిగులు నిధులు తేల్చడానికి సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలో ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలి
2. టీఆర్సీ అధికారులు విస్తృతం చేశారు
3. తెలంగాణ ప్రాంతంలో ఉద్యోగుల సర్వీస్‌లకు సంబంధించి యూపీఎస్సీ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు
4. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు తయారుచేయడానికి టీఆర్సీ అధ్యక్షుడి అధ్యక్షతన ఒక ప్రాంతీయ అభివృద్ధి సంఘం ఏర్పాటు చేయడం

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి
డి) 1, 2, 3, 4 సరైనవి **జవాబు : సి**

**వివరణ :**
**ఈ పథకంలోని ఎనిమిది సూత్రాలు**
1. ఆంధ్రప్రాంతానికి తరలించిన తెలంగాణ మిగులు నిధుల లెక్కలు తీయడానికి సుప్రీంకోర్టు జడ్జి నేతృత్వంలో ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలి. నెలరోజుల్లో నివేదికను సమర్పించాలని ఈ సంఘాన్ని కోరారు
2. మిగులు నిధుల తరలింపు వల్ల తెలంగాణకు జరిగిన నష్టాన్ని పూరించడానికి కావాల్సిన నిధులను సమకూర్చడానికి
3. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలను తయారు చేయడానికి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక ప్రాంతీయ అభివృద్ధి సంఘాన్ని ఏర్పాటు చేయడం. ఈ సంఘంలో ప్రణాళిక సంఘం ప్రతినిధి, తెలంగాణ ప్రాంతానికి చెందిన మంత్రివర్గ సభ్యులు, తెలంగాణ ప్రాంతీయ సంఘం అధ్యక్షులు సభ్యులుగా ఉండటం
4. నిర్ణయించిన ప్రణాళికలను అమలు చేయడానికి ప్రణాళికా సంఘం సలహాదారుని అధ్యక్షతన ఒక అధికారుల కమిటీని ఏర్పాటు చేయడం
5. తెలంగాణ ప్రాంతీయ సంఘానికి, తరువాత ఆ ప్రాంతపు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన యంత్రాంగానికి ఇంకా ఎక్కువ అధికారాలు ఇవ్వడం
6. తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వడానికి కావాల్సిన రాజ్యాంగ పరమైన కట్టుదిట్టం చేయడం
7. తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగస్థుల సర్వీసులకు సంబంధించి సమస్యల పరిష్కారానికి యూపీఎస్సీ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం
8. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి సమస్యలపై కేంద్రప్రభుత్వం నిరంతరం శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉన్న దృష్ట్యా కనీసం ఆరుమాసాలకు ఒకసారి ప్రధానమంత్రి సమక్షంలో అభివృద్ధి కమిటీ సమావేశాలను జరపడం

- అష్టసూత్ర పథకం అమలుకు 1969, ఏప్రిల్ 25న ప్రభుత్వం ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేశారు. దీన్నే తెలంగాణ అభివృద్ధి కమిటీగా వ్యవహరిస్తారు

**25. కింది వాటిలో తప్పుగా ఉన్న జతలు?**
1. కుమార్ లలిత్ కమిటీ అఖిలపక్ష ఒప్పందంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ
2. జస్టిస్ వశిష్ఠ భార్గవ్ కమిటీ తెలంగాణ మిగులు నిధులు పరిశీలించడం కోసం వేసిన కమిటీ
3. వాంఛూ కమిటీ తెలంగాణ ఉద్యోగుల సమస్యలను అధ్యయనం చేసి ముల్కీ నిబంధనలను కొనసాగించడానికి రాజ్యాంగ సవరణ విషయంలో తగు సూచనల కోసం వేసిన కమిటీ

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) 1, 2, 3 సరైనవి
**జవాబు : డి**

**వివరణ :**
- కుమార్ లలిత్ కమిటీ అఖిలపక్ష ఒప్పందంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ
- జస్టిస్ వశిష్ఠ భార్గవ్ కమిటీ తెలంగాణ మిగులు నిధులు పరిశీలించడం కోసం వేసిన కమిటీ
- వాంఛూ కమిటీ తెలంగాణ ఉద్యోగుల సమస్యలను అధ్యయనం చేసి ముల్కీ నిబంధనలను కొనసాగించడానికి రాజ్యాంగ సవరణ విషయంలో తగు సూచనల కోసం వేసిన కమిటీ

**26. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, జూలై 10న తెలంగాణ పరిరక్షణల రోజు పాటించాలని కాళోజీ నారాయణ రావు పిలుపునిచ్చాడు
2. 1969, జూలై 12న తెలంగాణ ఫ్లాగ్ డే నిర్వహించారు
3. 1969, జూన్ 27న కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 3 సరైనది డి) 1, 2, 3
**జవాబు : డి**

**వివరణ :**
- 1969, జూన్ 27న కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు. కానీ అధిష్ఠానం రాజీనామాను తిరస్కరించింది
- 1969, జూలై 10న తెలంగాణ పరిరక్షణల దినం పాటించాలని కాళోజీ నారాయణ రావు పిలుపునిచ్చాడు
- 1969, జూలై 12న తెలంగాణ ఫ్లాగ్ డే నిర్వహించారు

**27. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. సదాశివపేట పోలీసు కాల్పులకు నిరసనగా 1969, మార్చి 4న తెలంగాణ బంద్‌కు మల్లికార్జున్ పిలుపునిచ్చారు
2. 1969, మార్చి 4 తెలంగాణ కోసం జరిగిన తొలిబంద్

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : డి**

**వివరణ :** తెలంగాణలో తొలిబంద్ సదాశివపేట పోలీస్ కాల్పులకు నిరసనగా 1969, మార్చి 3న తెలంగాణ బంద్‌కు మల్లికార్జున్ పిలుపునిచ్చారు.
- తెలంగాణ కోసం జరిగిన తొలి బంద్ ఇదే.
- మల్లికార్జున్ సారథ్యంలో విద్యార్థులు అన్ని జిల్లాల్లో తిరిగి మరికొంత మంది విద్యార్థులను సమీకరించారు. తెలంగాణ బంద్ విజయవంతమైంది. అప్పుడు తెలంగాణ సభలో కదలిక వచ్చింది.
- మార్చి 15లోగా తెలంగాణ రక్షణలను అమలు చేయకపోతే అసెంబ్లీలో సహాయ నిరాకరణ చేయగలమని 52 మంది తెలంగాణ శాసనసభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
- మార్చి 7న సుప్రీంకోర్టు ముల్కీ నిబంధనల అమలుపై ఇంతకుముందు తనిచ్చిన స్టే ఉత్తర్వులను ధ్రువీకరిస్తూ ఆ స్టేను ఎత్తివేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ రిట్‌ను తిరస్కరించింది.
- తదుపరి విచారణను 17కు వాయిదా వేస్తూ సూపర్ న్యూమరీ పోస్టులను సృష్టించడాన్ని కూడా నిలిపివేసింది.

**28. 1969 ఉద్యమంలో ముఖ్య తేదీలకు సంబంధించి కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
ఎ. తెలంగాణ పోరాట రోజు – ఏప్రిల్ 15
బి. తెలంగాణ నిరసన రోజు – జూన్ 2
సి. తెలంగాణ విమోచన రోజు – జూలై 5
డి. తెలంగాణ అభ్యర్థుల రోజు – జూలై 19
**జవాబు : డి**

**వివరణ :**
- 1969, ఏప్రిల్ 9 – సామూహిక సత్యాగ్రహం
- 1969, ఏప్రిల్ 15 – తెలంగాణ పోరాటదినం
- 1969, ఏప్రిల్ 22 – తెలంగాణ వంచన దినం/ విద్రోహ దినం
- 1969, మే 1 – తెలంగాణ కోరికల దినం / డిమాండ్స్ డే
- 1969, మే 17 – తెలంగాణ మృతవీరుల దినం/ అమరవీరుల రోజు
- 1969, జూన్ 2 – తెలంగాణ నిరసన రోజు
- 1969, జూన్ 3 – పగసాధింపు వ్యతిరేక రోజు
- 1969, జూన్ 16 – నిర్బంధ వ్యతిరేక రోజు
- 1969, జూన్ 17 – తెలంగాణ మహిళల రోజు
- 1969, జూలై 5 – తెలంగాణ విమోచన రోజు
- 1969, జూలై 10 – నల్లజెండాల రోజు, తెలంగాణ పరిరక్షణ రోజు
- 1969, జూలై 12 – తెలంగాణ ఫ్లాగ్ డే, తెలంగాణ లిబరేషన్ డే
- 1969, జూలై 19 – విద్రోహుల వ్యతిరేక రోజు
- 1969, నవంబర్ 1 – అభ్యర్థుల రోజు

**29. 1969, జనవరి 13న తెలంగాణ ఉద్యమంలో భాగంగా మూడు సంస్థలకు సంబంధించి కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
1. తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి – మల్లికార్జునరావు
2. తెలంగాణ పరిరక్షణల సమితి – వెంకట రామిరెడ్డి
3. తెలంగాణ పరిరక్షణల కమిటీ – కాటం లక్ష్మీనారాయణ

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి
**జవాబు : డి**

**వివరణ :** 1969, జనవరి 13న తెలంగాణ ఉద్యమంలో భాగంగా మూడు సంస్థలు
- తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి మల్లికార్జునరావు
- తెలంగాణ పరిరక్షణల సమితి వెంకట రామిరెడ్డి
- తెలంగాణ పరిరక్షణల కమిటీ కాటం లక్ష్మీనారాయణ

**30. అమరవీరుల స్మారక స్థూపానికి సంబంధించి కింది వాటిలో సరైనవి?**
1. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం 1969లో అమరులైన వారి జ్ఞాపకార్థం దీన్ని నెలకొల్పాలని నిర్ణయించారు
2. ఈ స్థూపాన్ని యాదగిరి రావు చెక్కారు
3. ఈ స్థూప నిర్మాణం 1985లో పూర్తయింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) 1, 2, 3 సరైనవి
**జవాబు : ఎ**

**వివరణ :** ప్రత్యేక తెలంగాణ ఉద్యమం 1969లో అమరులైన వారి జ్ఞాపకార్థం స్మారక స్థూపాన్ని నెలకొల్పాలని శ్రీధర్ రెడ్డి నిర్ణయించారు
- ఈ స్థూపం శంకుస్థాపన కార్యక్రమానికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అయినా అనేక నిషేధాజ్ఞలను ఉల్లంఘించి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్క్ 1970, ఫిబ్రవరి 23న మృత వీరుల స్మారక చిహ్నానికి నగర్ మేయర్ ఎస్ లక్ష్మీనారాయణ శంకుస్థాపన చేశారు.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



## విద్య, ఉద్యోగ సమాచారం

### నేషనల్ ఫైనాన్షియల్‌లో...

**నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 25
- పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీజీఎం, డీజీఎం, అసిస్టెంట్ మేనేజర్, డ్రైవర్ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జూన్ 13
- వెబ్‌సైట్: www.nfra.gov.in

### బ్యూరో ఆఫ్ ఎనర్జీలో...

**బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీలో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: డైరెక్టర్, ప్రాజెక్ట్ ఎకనామిస్ట్, కన్సల్టెంట్స్
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 26
- వెబ్‌సైట్: www.beeindia.gov.in

### నేవీలో అగ్నివీర్..

**ఇండియన్ నేవీలో అగ్నివీర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- పోస్టులు: అగ్నివీర్ (మెట్రిక్ రిక్రూట్–ఎంఆర్)
- అర్హతలు: కనీసం 50 శాతం మార్కులతో పదోతరగతి ఉత్తీర్ణత. నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 10
- వెబ్‌సైట్: https://www.joinindiannavy.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్స్–డి, హైకోర్ట్ : జనరల్ నాలెడ్జ్, జనరల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# X CLASS MATHEMATICS

## MODEL PAPER -II

TIME: 3.00 Hrs MAX.MARKS: 80

PART – A

TIME: 2.30 Hrs MAX.MARKS: 60

### SECTION – I

**Note: (i) Answer ALL the following questions**
**(ii) Each question carries 2 marks.**
$6 \times 2 = 12$

**1.** Karunya walks 24m due east and turns left and walks another 7m, how far is he now, from the starting point.

**2.** If A = {a, b, c, d, e, f} and B = {a, e, i, o, u} then find n(A−B).

**3.** The sum of a number and its reciprocal is $\frac{10}{3}$. Find the numbers.

**4.** Which term of the sequence −1, 3, 7, 11…. is 95?

**5.** If a pole 6m is high casts a shadow $2\sqrt{3}$ m on the ground, then find the sun's elevation.

**6.** If $\tan\theta = \frac{3}{4}$, find the value of $\frac{1+\cos\theta}{1-\cos\theta}$.

### SECTION – II

**Note: (i) Answer ALL the following questions from each group**
**(ii) Each question carries 4 marks.**
$6\times 4 = 24$

**7.** Is the line DE// BC, in the given triangle ABC, AD = 8cm, DB = 6cm, AE = 12cm, EC = 9cm.

**8.** The line joining of A (6, 2) and B (−4, 7) is divided by P such that AP= $\frac{2}{5}$ AB, find the coordinates of P.

**9.** When 3 coins are rolled simultaneously, then find the probability of (i) getting at least one head (ii) exactly two tails.

10. A = {x/x is the set of factors of 36}, B = {x/x is a multiple of 3, x < 40} then verify the relation n(AUB) = n(A) + n(B) − n(A∩B) with the help of Venn-diagram.

11. Find the area of a rectangle whose dimensions are the roots of the quadratic equation $x^2 - 8x + 12 = 0$.

12. A cone, a hemisphere and a cylinder stand on equal bases have same height. Find the ratio of their volumes.

### SECTION – III

**Note: (i) Answer any 4 of the following questions.**
**(ii) Each question carries 6marks.**
$4 \times 6 = 24$

**13.** Show that any positive odd integer is of the form 4q+1 or 4q +3, 4q +3 where q is some integer.

14. Draw the graph for the equations 8x + 5y = 9 and 3x + 2y = 4 and find the solution set with the help of graph.

**15.** The sum of the numerator and denominator of a fraction is 12. If the denominator is increased by 3 then the fraction becomes $\frac{1}{2}$. Find the fraction.

**16.** Find the coordinates of the points of trisection of the line segment joining (4, -1) and (2, -3)

**17.** Find the mean of the following data by deviation method.

| Marks | 0-10 | 10-20 | 20-30 | 30-40 | 40-50 | 50-60 | 60-70 | 70-80 |
|---|---|---|---|---|---|---|---|---|
| Number of students | 5 | 6 | 11 | 13 | 8 | 7 | 6 | 4 |


**18.** If $\sec\theta + \tan\theta = p$, then show that $\frac{p^2-1}{p^2-1} = \sin\theta$

### PART - B

**TIME:1/2 HOUR**
**MAX. MARKS: 20**
**Instructions:**
**(i) Answer all questions**
**(ii) Write the capital letters (A/B/C/D) showing the correct answer for the following questions in the brackets provided against them.**
**(iii) Each question carries 1 mark.**
**(iv) Marks will not be awarded in any case of over writing, rewriting, erased answers.**

**1.** How many prime factors are there in a prime factorization of 5005? ( )
A) 2 B) 4 C) 6 D)7

**2.** The number of zeros of the given graph is ( )




A) 2 B) 3 C) 4 D)5

**3.** Which of the following is not a solution of the pair of equations 3x−2y = 4 and 6x−4y = 8? ( )
A) x = 2, y =1 B) x = 4, y = 4
C) x = 6, y =7 D) x = 5, y = 3

**4.** The roots of the equation $2x^2 + 5x + 4 = 0$ ( )
A) real and distinct
B) not real C) real and equal
D) we cannot say

**5.** Which of the following is an example of null set. (
A) Set of natural numbers less than 1
B) Number of months start with letters M
C) Set of even prime numbers
D) set of vowels in an English alphabet.

**6.** Which of the following is a root of the equation $3x^2 - 2x - 1 = 0$ ( )
A) x=1 B) x=−1 C) x=2 D) x=−2

**7.** The value of $\frac{\cot 45°}{\sin 30° + \cos 60°}$ is ( )
A) $\frac{1}{2}$ B) $\sqrt{2}$ C) 1 D) none


**8.** If a +1, 2a +1 and 4a−1 are three consecutive terms of AP then the value of a is ( )
A) 1 B) 2 C) 3 D) 4

**9.** The distance between the points (0, 5) and (5, 0) is ( )
A) 5 B) $5\sqrt{2}$ C) $2\sqrt{5}$ D)10

**10.** Which of the following are cannot be the sides of right triangle ( )
A) 7cm, 24 cm, 25 cm
B) 5cm, 12cm, 13cm
C) 6cm, 8cm, 10cm
D) 3cm, 5cm, 6cm

**11.** A vertical stick 30m long casts a shadow 15m long on the ground. At the same time, a tower casts a shadow 75m long on the ground. The height of the tower is ( )
A) 25m B)100m C) 150m D)200m

**12.** In the given figure, PA and PB are tangents to a circle with center O. If PA = 11cm and PD = 7cm then length of CD=? (




A) 2cm B) 3cm C) 8cm D)11cm

**13.** Which term of the AP is 21, 42, 63…. is 210? ( )
A) 10th B) 18th C) $25^{th}$ D)30th

**14.** A ladder of 10cm length touches a wall at height of 5m, the angle $\theta$ made by it with the horizontal is (
A) 30° B) 45° C) 60° D) 75°

**15.** A shuttle cock used for playing badminton has the shape of the combination of _____ ( )
A) a cylinder and sphere
B) a sphere and cone
C) a cylinder and a cone
D) a hemisphere and frustum of a cone.

**16.** The mean and median of the data are 14 and 15 respectively then the mode is _________ ( )
A) 15 B) 16 C) 17 D) 18

**17.** What is the probability of getting a red ace card from the deck of 52 cards? ( )
A) $\frac{1}{2}$ B) $\frac{1}{26}$ C) $\frac{1}{13}$ D) $\frac{1}{4}$

**18.** The sum of the probability of all the events of an experiment is ( )
A) $\frac{1}{2}$ B) 0 C) 1 D) $\frac{1}{4}$

**19.** If log (x+5)=log 3 + log 5 then the value of x is ( )
A) 3 B) 4 C) 5 D)10

**20.** The mean of first 10 prime numbers is _____ ( )
A) 10 B) 15 C) 5.5 D) 12.9

**ANSWERS TO PART – B**

1. B, 2.B, 3.D, 4.B, 5.A, 6.A,
7.C, 8.B, 9.B, 10.D, 11.C, 12.C,
13.A, 14.A, 15.B, 16.B, 17.C, 18.B,
19.D, 20.D.

**BOJJA LAXMINARAYANA**
M.Sc., B.Ed.,
Maths Senior Faculty
9849386253
lnmathsir@gmail.com

